# భిక్షువు

భిక్షువు. .

నీ ఇంటిముందు నిలబడి

బిగ్గరగా యాచిస్తే. .

పెళ్ళి ఊహల్లోనో

అల్లిక పనిలోనో మునిగి

వెళిపో. . వెళిపో  అని

అరవకు. . కసరకు

పాదాలకు పనిచెప్పి

సోపానశ్రేణి దిగివచ్చి-

భిక్షువుగానం

ఉబికే మెడనరం

వణికే కంఠస్వరం

తిరిగి మౌనం

నిండని జోలె

నిండిన కనులు

విని. . తిలకించి

వెనుదిరిగి

ద్రవించే హృదయంతో

తడబడే అడుగులతో

అన్నమో. . బియ్యమో

ఉన్నదేదైనా

నీ చేతులమీదుగా

జోలె బరువు పెంచి. .

గుండె బరువు దించి. .

17.10.92